ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి





పెద్దపల్లి ఎంపి స్థానానికి 11 నామినేషన్లు దాఖలు

# కార్మికుల హక్కుల పరిరక్షణకు ఎర్రజెండా పోరాటాలు

**ప్రజాపక్షం/మంచిర్యాల** : కార్మికుల హక్కుల పరిరక్షణకు ఎర్ర జెండా పోరాటాలు ఉంటాయని ఎఐటియుసి సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ అన్నారు. మంగళవారం ఆర్‌కెపి సిఎస్‌పిలో మే డే వాల్ పోస్టర్లను ఎఐటియుసి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులను కాపాడడం కోసం ఎర్రజెండా ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని, కార్మికుల హక్కుల సాధన ఎఐటియుసితోనే సాధ్యం అని అన్నారు. బొగ్గుగనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని, కార్మిక చట్టాలను కాపాడుకోవాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాక్లను సింగరేణి సంస్థకి కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయాల లింగయ్య, సిపిఐ జిల్లా నాయకులు మిట్టపల్లి పౌల్, ఫిట్ సెక్రెటరీ హరి రామ కృష్ణ, కమిటీ సభ్యులు నరేంద్ర, రాజమొగిలి, నాగరాజు, సీతారామారావు, కృష్ణ స్వామి, చంద్రు, కిషోర్, బొంద్యలు తదితరులు పాల్గొన్నారు.




## గడువులోగా యూనిఫామ్ క్లాత్ అందించాలి



కలెక్టర్ అనురాగ్ జయంతి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నిర్దేశిత గడువులోగా స్కూల్ యూనిఫాం క్లాత్ అందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. తంగళ్లపల్లి మండలంలోని టెక్స్ టైల్ పార్కులో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కుట్టించే స్కూల్ యూనిఫాం క్లాత్ ఉత్పత్తి చేసే వస్త్ర పరిశ్రమలో కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దారం నుంచి మొదలుకొని బట్ట ఉత్పత్తి వరకూ వివిధ దశలు క్షుణ్ణంగా పరిశీలించారు. బట్ట తయారీని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నాణ్యతను తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ స్కూల్ యూనిఫాం క్లాత్ ఉత్పత్తి చేయాలని సూచించారు. గడువులోగా క్లాత్‌ను కుట్టించేందుకు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులకు మొత్తం 1,15,816 యూనిఫాంలు కుట్టించనున్నారు. మహిళా సంఘాల బాధ్యులు 768 మందికి ఉపాధి లభించనుంది. ఇక్కడ టెక్స్టైల్ ఆర్డీడీ అశోక్ రావు, ఏడీ సాగర్, డీఆర్డీఓ శేషాద్రి, డీఈఓ రమేష్ కుమార్ పాల్గొన్నారు.

**పిహెచ్‌సి సందర్శన :** తంగళ్లపల్లి మండలం నేరెళ్ల పీహెచ్‌సీ కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈ సందర్భంగా దవాఖానకు వస్తున్న ఒపి వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళా కింద ఎంత మందికి పరీక్షలు చేశారు? వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని డాక్టర్‌ను అడిగారు. అనంతరం దవాఖానకు నిత్యం ఎంత మంది రోగులు వస్తున్నారు? వారికి ఏ ఏ పరీక్షలు చేస్తున్నారు. వడ దెబ్బ కేసులు ఏమైనా నమోదు అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్యాన్సర్, బిపి, షుగర్ పేషంట్స్ ఎవరైనా ఉన్నారా.. వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. గత నెలలో ఎన్ని డెలివరీలు అయ్యాయని తెలుసుకోగా, 23 అయ్యాయని, 14 ప్రభుత్వ ఆసుపత్రిలో, 9 ప్రైవేటు ఆసుపత్రిలో అయినట్లు వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడ డిఎంహెచ్‌ఒ సుమన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఉమాదేవి, డీడీఎం కార్తీక్, మెడికల్ ఆఫీసర్ రేఖ, ఎంఎల్ హెచ్ పీ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## షిఫ్టుల వారీగా విధులు నిర్వహణ



అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** చెక్ పోస్ట్ వద్ద అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా షిఫ్టుల వారీగా విధులు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ అంతర్గాంమండలంలోని ఎల్లంపల్లి, పాలకుర్తి మండలంలోని వేంనూరు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద సిసి కెమెరాలు 24 గంటలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, 24 గంటల పాటు చెక్ పోస్ట్ వద్ద షిఫ్టుల విధానంలో అధికారులు విధులు నిర్వహించాలని, పోలీస్ అధికారులు, సర్వేలైన్స్ బృందాలు సమన్వయంతో చెక్ పోస్ట్ వద్ద పకడ్బందిగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి వాహనాన్ని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పై అధికారులు తనిఖీ చేసే సమయంలో రికార్డులు చూపించాలని, పకడ్బందిగా రికార్డ్ నిర్వహణ చేయాలని అన్నారు. చెక్ పోస్ట్ వద్ద తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జప్తు చేసిన నగదును రిజిస్టర్‌లో నమోదు చేసి సంబంధిత వ్యక్తులకు రసీదు తప్పనిసరిగా అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అంతర్గం, పాలకుర్తి తహసిల్దార్లు, ఎంపిడీఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత క్రీడా శిక్షణ తరగతులు

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా యాజమాన్యం ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లల (బాల బాలికలు) కు ఈనెల 26వ తేదీ నుండి 25 రోజుల పాటు పలు క్రీడలలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయని డిజిఎం పర్సనల్ పి.అరవిందరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, బాక్సింగ్ క్రీడలకు శ్రీరాంపూర్ ప్రాంతంలోని ప్రగతి మైదానంలో, వాలీబాల్, ఫుట్ బాల్ క్రీడలకు నస్పూర్ లోని సేవా భవన్, ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ప్రాణహిత స్టేడియంలో శిక్షణను అందిస్తారని తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ఉద్యోగుల పిల్లల పేర్లను 26వ తేదీ ఐదు గంటల లోపు ఆయా క్రీడ ప్రాంగణాల లోని నిర్వాహకుల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. పిఈటీలుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం కలిగి ఉన్న క్రీడాకారులు పై క్రీడలలో శిక్షణ ఇచ్చినట్లయితే 25 రోజులకు గౌరవ వేతనం చెల్లించబడుతుందన్నారు. ఆసక్తి కలిగిన శిక్షకులు ఈనెల 25వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని పర్సనల్ విభాగాలలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు.

# కరెంటు స్తంభాన్ని పునరుద్ధరించారు




ప్రజాపక్షం/చొప్పదండి : కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో చేనగ కుంటా వైపు గ ల వ్యవసాయ భూమిలో విద్యుత్ స్తంభాన్ని పునరుద్ధరించారు. నూతనంగా విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి కరెంటు సరఫరా ప్రారంభించారు. ఈ నెల 23న “ఈ స్తంభం ఏ క్షణమైనా పడిపో వచ్చు !” అనే శీర్షికన ప్రజాపక్షంలో ప్రచురితమైన కథనానికి విద్యుత్‌శాఖ అధికారులు స్పందించారు. కరెంటు స్థంబం విరిగిపోగా పునరుద్ధరించకుండా గత ఐదు రోజులుగా కరెంటు సరఫరా నిలిపివేశారు. అధికారులు స్పందించి విరిగిన స్తంభం తీసేసి కొత్తగా విద్యుత్ స్తంభం అమర్చారు. విద్యుత్ సరఫరాను పునః ప్రారంభించ గంతో రైతులకు ఇబ్బందులు తప్పాయి. దీంతో అక్కడి రైతులు ప్రజాపక్షంకు ధన్యవాదాలు తెలియజేశారు.

# అనుమతి లేకుండా వేప చెట్టు నరికివేత

ప్రజాపక్షం/కుంటాల : మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రదేశంలో గత కొన్నేళ్లుగా ఉన్నటువంటి వేప చెట్టుని ఎటువంటి అనుమతులు లేకుండా పంచాయతీ సెక్రెటరీ రాజబాపు సోమవారం సిబ్బందిచే నరికి వేయించారు.ఒకవైపు ప్రభుత్వం చెట్లను పెంచాలని,చెపుతుంటే పంచాయతీ సెక్రెటరీ మాత్రం చెట్లను నరికి వేస్తూ కాలుష్యానికి,పర్యావరణానికి హాని కలిగిస్తున్నారు.పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా నీ ఇష్టం వచ్చింది రాసుకో,,ని ఇష్టం వచ్చింది చేస్కోకొమ్మని దురుసుగా మాట్లాడడం జరిగింది.ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను నరికిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.



# ప్రజా ఆశీర్వాదమే కాంగ్రెస్ బలం



ప్రజాపక్షం /జైనూర్ : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలు ఆశీర్వదించాలని, తెలంగాణ ఇచ్చిన పార్టీగా గుర్తించి రాష్ట్రంలో అధికారం అందించిన ప్రజలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా దీవించాలని జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ముఖీద్ అహేమద్, పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు షేక్ రషీద్‌లు అన్నారు. మంగళవారం మండలం లోని గౌరీ గొండ్ గూడా, కోలామ్ గూడా లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి సుగుణక్కను భారీ మెజారిటీతో గెలిపించాలని, మతోన్మాద శక్తులను, పదేండ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉండి ప్రజలను విస్మరించిన నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను వివరించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు దినసరి వేతనం రూ. 400 అందించే పథకంకు శ్రీకారం చుట్టనుందని, దేశంలోని ప్రతి నిరుపేదకు చేయుతను అందించేందుకు పథకాల రూపకల్పన చేయనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య కార్యకర్తలు ఆత్రం గుండా, ఆత్రం అన్నిగా, సిడం మారు, మెస్రం షేకు, గ్రామ పటేల్ మెస్రం జల్పాత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల అందజేత



ప్రజాపక్షం/ కాగజ్ నగర్ రూరల్ : కాగజ్ నగర్ మండలంలోని ఎంపియుపిఎస్ అంకుసాపూర్ పాఠశాలలోని ముగ్గురు, ఎంపియుపిఎస్ వంజిరి పాఠశాల లోని ఐదుగురు విద్యార్థులకు మంగళవారం ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణంలోని జెడిపిహెచ్ఎస్ పెట్రోల్ పంప్ పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు వెంకట రాజం, అంకుసాపూర్ పాఠశాల నుండి గురుకులలో 5వ తరగతి ప్రవేశ కోసం సీటు సాధించిన విద్యార్థులు సోగల చాన్విత్, సానీత్య శ్రీ, శ్రీవల్లి, వంజిరి పాఠశాల నుండి పిప్పిరి వర్షిణి, దుర్గం రిషిత, మంతెన వైష్ణిక, పిప్పిరి చైత్య, కోట రాంతేజలను సన్మానించి అభినందించారు. అనంతరం ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వెంకట రాజంను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంకుసాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు , ఎంపీపీ ఎస్ అంకుసాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి, శశికాంత్, ఉపాధ్యాయులు చారి ,శారద,బాజీ ఖాన్, విజయ రావు, గజనంద్, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్, వంజిరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాలపై పోలీస్‌ల నిఘా



ప్రజాపక్షం/ రామకృష్ణాపూర్ : వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. సామాజిక మాధ్యమాలల్లో ఒకరిపై ఒకరు విమర్శించుకోవడం సర్వసాధారణంగా మారిందని, కొన్ని సమయాల్లో చేసిన వ్యాఖ్యలు శృతి మించి వివాదాలకు దారి తీస్తాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలల్లో చేసిన పోస్టులు, వ్యాఖ్యల వల్ల ఇతరుల గౌరవ పతిష్టకు, మనోభావాలకు, శాంతి భద్రతలకు విఘాతం, భంగం కల్గించినట్లైతే గ్రూప్ అడ్మిన్, సభ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వాట్సప్, ఫేస్ బుక్ గ్రూపుల్లో అడ్మిన్లు జాగ్రత్తగా ఉండాలని, మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధమైన పోస్టులు (దుష్ప్రచారం) చేస్తే ఆ గ్రూప్ అడ్మిన్ లతోపాటు, సమాచారాన్ని షేర్ చేసే వారిపై సైబర్ చట్టాల కింద నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, అలాగే అడ్మిన్ వివాదస్పద పోస్టు చేస్తే ఐటి చట్టం ఐపిసి సెక్షన్ 153(ఎ) కింద 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉందని వివరించారు. సమాజంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేవిధంగా పోస్టింగ్‌లు పెట్టడం నేరమవుతుందని అన్నారు. సైబర్ కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలకు, పాస్ పోర్టు, వీసా పొందడానికి అనర్హులు అవుతారని అన్నారు. అభ్యంతరకర, తప్పుడు వదంతులు చేస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలని, తప్పుడు సమాచారం, మార్ఫింగ్ చేసిన ఫోటోలను గ్రూపుల్లో షేర్ చేయకూడదని ఎవరైనా సభ్యులు అభ్యంతకరంగా ప్రవర్తిస్తే వెంటనే గ్రూపుల నుండి తొలగించాలని సూచించారు.

# విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/దండేపల్లి: విజ్ఞాన బండారాలని (గ్రంథాలయం) విద్యార్థులు గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని లక్షెట్టిపేట ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గఫార్ అన్నారు. దండేపల్లి మండలం బేహ్రాన్ గూడ గిరిజన గ్రామంలో సావిత్రి బాయి పూలే వేసవి గిరి గ్రంథాలయాన్ని లక్షెట్టిపేట బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గఫార్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలని అలాంటి వాటిని గిరిజన గూడాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ గ్రంథాలయంలో ఆంగ్ల, తెలుగు కథలు, సాహిత్య పుస్తకాలతో పాటుగా మూడవ తరగతి నుండి పదవ తరగతి పాఠ్యపుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు రాంపటేల్, శ్రీనివాస్, భీంరావ్ మాట్లాడుతూ తమ గూడెంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, గ్రంథాలయ ఏర్పాటుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, శోభరాణి, స్పోర్ట్స్ అధికారి బండ జీవన్, సత్యప్రియ,జ్యోతి, పుష్పలత, మంజుల, సత్యనారాయణ, సంధ్యారాణి, అరుణ పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/ కాగజ్ నగర్ : కాగజ్ నగర్‌కు ప్రతిరోజు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని సిర్పూర్ పేపర్ మిల్లు ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం కాగజ్ నగర్ పట్టణంలోని ఆర్‌టిసి బస్ స్టాండ్ ఆవరణలో స్వర్ణ ఫౌండేషన్, సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం సహకారంతో చలివేంద్రమును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణానికి వచ్చే ప్రజలు ఈ చలివేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేపర్ మిల్లు ప్రతినిధులు నాగేశ్వరరావు, రీణ బివాల్, తుమ్మ రమేష్, జమషద్ అలీ, కంట్రోలర్ అష్రఫ్ అలీ పాల్గొన్నారు.

# వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/దండేపల్లి : విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని దండేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిసగోని శంకర్ గౌడ్ అన్నారు. పాఠశాల చివరి పని దినం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రోగ్రెస్ కార్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను కంప్యూటర్ శిక్షణ పొందడం లాంటి వాటికి ఉపయోగించుకోవాలని, తద్వారా పై చదువులకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిసి చైతన్య యాత్ర చేపట్టిన నాయకులకు సన్మానం



ప్రజాపక్షం/మంచిర్యాల : మంచిర్యాల జిల్లాలో తొమ్మిది రోజుల పాటు బిసి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బిసి చైతన్య యాత్ర విజయవంతమైన సందర్భంగా యాత్ర చేపట్టిన నాయకులకు మంగళవారం జిల్లా కేంద్రంలో అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైతన్య యాత్రలో పాల్గొన్న వడ్డేపల్లి మనోహర్, నీరటి రాజన్న, చిందం వెంకటేష్, కోమటి రాజు, ఎదులాపురం రాజులను ఘనంగా సన్మానించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ బిసి వర్గాల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు యాత్ర నిర్వహించడం అభినందనీయమని, బిసి గణన నిర్వహించి బిసిలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలు ఐక్యంగా ఉండి బిసిలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకు పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపిపిఎస్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాపక్షం/దహెగాం/ పెంచికల్ పేట్ : తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2024 పరీక్ష ఫలితాల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బీబ్రా విద్యార్థులు ప్రతిభ కనబరిచి గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి 5గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కంబాల జయేందర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు దుర్గం హారిక, దుర్గం సింధు, దుర్గం రోహిత్, దుర్గం విద్యాసాగర్, సిద్ధార్థ్ ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రణీత, స్రవంతి మరియు గ్రామస్థులు అభినందించారు.

# ఫుడ్ పాయిజన్ కారకులపై చర్యలకు డిమాండు



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ఫుడ్ పాయిజన్ జరగడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ప్రవీణ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పరిధిలోని శాస్త్రినగర్ వద్ద గల తెలంగాణా సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏప్రిల్ 19న ఫుడ్ పాయిజన్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో 25మంది విధ్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని అత్యవసర చికిత్స నిమిత్తం సుల్తానాబదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.ఘటన జరిగిన సమయంలో గురుకుల ప్రిన్సిపల్ సెలవులో ఉన్నారు. ఇంచార్జ్ ప్రిన్సిపల్ రామస్వామి విధుల్లో ఉన్నారు. ఇంచార్జ్ ప్రిన్సిపల్ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థుల జీవితాలు ప్రమాదంలో పడ్డట్లు మా విచారణలో తేలింది అని అన్నారు కావున, మీరు వెంటనే స్పందించి ఘటనకు కారణమైన ఇంచార్జ్ ప్రిన్సిపల్ రామస్వామి, కేర్ నరేందర్, కాంట్రాక్టరు, వంట సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. అదేవిధంగా కాంట్రాక్టరు లైసెన్స్ రద్దు చేయాలని కోరుతున్నాము. లేనిపక్షంలో ఏబివిపి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ ,జోనల్ ఇంచార్జ్ అరవింద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కార్యకర్తకు బియ్యం అందజేత



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : గోదావరిఖని లెనిన్ నగర్ సిపిఐ మాజీ శాఖా కార్యదర్శి కామ్రేడ్ ఆసాల మదునయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. పోషణకు ఇబ్బంది పడుతుంటే దళిత హక్కుల పోరాట సమితి నాయకులు మద్దెల దినేష్, ఎర్రల రాజయ్య రైస్ బ్యాగ్ మదునయ్యకు అందజేయడం జరిగింది. ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ ఎం.ఎ. గౌస్, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్, సిపిఐ లెనిన్ నగర్ శాఖా కార్యదర్శి చిలుముల రాజయ్య ఉన్నారు.

## వడదెబ్బకు ఉపాధి కూలీ మృతి

ప్రజాపక్షం/మంథని : వడదెబ్బ తగిలి ఉపాధి కూలీ మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా మంథని మండలం విలోచవరంలోచోటుచేసుకుంది. మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన అక్కపాక లక్ష్మి అనే ఉపాధి కూలీ మంగళవారం వడదెబ్బ తగిలి మృతి చెందింది. జరుగుతున్న ఉపాధి హామీ పనులకు హాజరైన ఆమె మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా అస్వస్థకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగావేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో జరిగే ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమైన వసతులు కల్పించాల్సి ఉండగా ఆ దిశగా అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం సమయంలోనే పనులు ప్రారంభించి ముగించుకోవాలి. పని ప్రదేశాల్లో టెంట్లు, మంచినీటి సౌకర్యం ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఓఆర్ఎస్ లాంటివి అందుబాటులో ఉంచాలి. కానీ అలాంటి వసతులు కల్పించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఉపాధిహామీ పని ప్రదేశాల్లో వసతుల్లో కల్పనతో పాటు పని ప్రదేశంలో మహిళ మృతి చెందిన సంఘటనపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# భారీ మెజారిటీతో గెలిపించండి



ప్రజాపక్షం/తానూర్: బిజెపి ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గూడెం నగేష్ ను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు యాతాలం చిన్నరెడ్డి కోరారు. మండలంలోని ఉమ్రి(కే), బోర్గావ్,బొల్సా గ్రామాలలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు యాతాలం చిన్నారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలతో కలసి ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది.నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పథకాలను ప్రజలకు వివరించారు.ఇస్ బార్ 400ఫార్..ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అంటూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి నాగేష్ కి కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నాయకులు జాదవ్ శివాజీ పటేల్,సంద్గాన్ మాజీ సర్పంచ్ మారుతీ,మోరే చక్రధర్ పటేల్,లక్ష్మారుడ్డి, బాలాజీ, దేవిదాస్ పటేల్,సోమనాథ్, వికాస్ పటేల్, అక్షయ్ పటేల్, బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్: హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ హనుమాన్ మందిరం,భాగ్యనగర్ రాధ కృష్ణ ఆలయం,ఆదర్శనగర్ వీరాంజనేయ హనుమాన్ టెంపుల్, ప్రియదర్శినినగర్ అభయాంజనేయ హనుమాన్ మందిరంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు స్థానిక మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీహరి రావు నిర్మల్ జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని హనుమంతుడి చల్లని దీవెనలు అందరిపై ఉండాలని అంజనీపుత్రుడిని వేడుకున్నారు.భాగ్యనగర్ హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరి రావును పూలమాలతో సన్మానించారు.ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మాజీ సర్పంచ్ సోమ భీమ్‌రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిలుక రమణ,తోట సురేందర్,తోట నర్సయ్య, ఆనంద్, సత్యనారాయణ, శ్రీకాంత్, లక్క సతీష్,రాజేశ్వర్,తదితరులున్నారు.

## అప్పుల బాధకు తాళలేక..

ప్రజాపక్షం/ ముత్తారం : పంట సాగు కోసం చేసిన అప్పులు, కూతురు పెళ్లి కోసం చేసిన అప్పులు,ఇటీవల బోర్ వేసిన అప్పులు మొత్తం 12 లక్షలు అప్పులు కాగా ఎలా తీర్చాలో తెలియని ఆ దంపతులు పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ముత్తారం మండలంలో చోటుచేసుకుంది. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలో మృతుడి కుమారుడు ఆకాష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన పూసల సంధ్య,మధుసూదన్ దంపతులు ఈనెల 12వ తేదీన అప్పుల బాధ భరించలేక పురుగుల మందు సేవించిగా, గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ తరలించి చికిత్స చేయించడం జరిగిందని అక్కడి వైద్యులు సూచన మేరకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు అయినప్పటికీ అక్కడ కూడా వారి ఆరోగ్యం మెరుగుపడకపోగా అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు మృతుడి కుమారుడు ఆకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. కాగా మృతుడి కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని మృతుడి బంధువులు కోరారు.

## కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయాలు ఉండాలి

ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్: బీఆర్ఎస్ నాయకత్వం కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయాలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు, సీనియర్ నాయకుడు కొంకటి లింగమూర్తి అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన వారికే ఎంపీ అభ్యర్థులుగా అవకాశం ఇస్తే పార్టీ శ్రేణులు ఉత్సాహం చూపడం లేదని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో 4 లక్షలకు పైగా మాదిగల ఓట్లున్నాయని, తనకు అవకాశం ఇస్తే మాదిగ జాతి మద్దతు ఇస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధిష్టానం పునపరిశీలన చేసి మాదిగ బిడ్డనైన తనకు పెద్దపల్లి ఎంపీ బీ ఆర్ ఎస్ టికెట్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో రేణికుంట్ల సతీష్, పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన దళిత సంఘాల నాయకులు



ప్రజాపక్షం/ఖానాపూర్:మండలంలో దళిత సంఘాల నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి రాజన్న,మండల అంబేద్కర్ సంఘం నాయకులు నేత శ్యామ్,రాజేశ్వర్ తదితరులు వారి అనుచర సంఘంతో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ ఎంపీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని,ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్,పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,రాజేశ్వర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరసయ్య,మాజీ సర్పంచ్ నేరెళ్ల సత్యనారాయణ,నయీమ్,తదితరులు ఉన్నారు.

## నాణ్యతా లోపంతోనే బ్రిడ్జి గడ్డర్లు కూలిపోయాయి



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను కలిపే వారధి ముత్తారం మండలం ఓడేడు మానేరు వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నాణ్యత లోపంతోనే కూలిపోయిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. 2016 సంవత్సరంలో నిర్మాణ పనులు ప్రారంభించిన బ్రిడ్జి నిర్మాణ పనులు అప్పటినుండి 8 సంవత్సరాలు గడిచినా కూడా 50% పనులు కూడా పూర్తికాక నత్తనడకన పనులు చేస్తూ నాణ్యతను పాటించకుండా ఇష్టారాజ్యంగా పనులు నిర్వహించిన సంబంధిత కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని బాలాజీ అన్నారు. సోమవారం వీచిన గాలి దుమారానికి గార్డర్లు కూలిపోగా కూలిన సమయానికి ఎవరూ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని వారు అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/ముత్తారం : ఓటు హక్కు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కళాకారుడు కొండ్ర వెంకటన్న గౌడ్ అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని కళాకారుడు కొండ్ర వెంకన్న గౌడ్ తెలిపారు. మంగళవారం ముత్తారం మండలంలోని ముత్తారం మండల కేంద్రంలో ఓటు హక్కు నమోదు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు పాటల రూపంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఓటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉపయోగించే ప్రజల చేతిలో ఆయుధమని సమర్థవంతమైన పాలకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని పాట మాట రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది.జనగామ రాజనర్సయ్య, ఈదునూరి పద్మ, కోండ్ర వెంకన్న గౌడ్, బుర్ర శంకర్ గౌడ్, సలెంద్ర రాజయ్య, జిన్న రమా , కన్నూరి రేణుక, ప్రజలు పాల్గొన్నారు.

# కొండగట్టులో ఘనంగా చిన్న హనుమాన్ జయంతి

**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం రెండవరోజు చిన్న హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పూలు అరటి పండ్లతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు స్వామివారి సన్నిధిలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి కొండపైకి దీక్ష పరులుచేరుకొని కోనేరులో స్నానమాచారించి క్యూలైన్ ద్వారా స్వామివారిని దర్శించుకొని మాల విరమణ చేసి తలానీలాలు దేవుడికి సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, ఈవో చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్ కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ మునిందర్, ఆర్ఐ తిరుపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



**జగిత్యాల ప్రతినిధి:** కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి వేడుకలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని జిల్లా యంత్రాంగం అన్ని రకాల పనులు చేపట్టడం జరిగిందని దేవాదాయ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం కొండగట్టు ఆంజనేయస్వామి చిన్న జయంతి వేడుకల సందర్భంగా దర్శనానికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా అధికారులు కల్పించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమాలు పర్యవేక్షించడానికి వేములవాడ డిప్యూటీ కమిషనర్ కృష్ణ ప్రసాద్‌ను నియమించామని, ఆయన గత మూడు రోజుల నుండి మకాం వేసి అన్నీ పనులను పర్యవేక్షిస్తున్నారని హనుమంతరావు తెలిపారు. వచ్చేజూన్ మొద వారంలో పెద్ద హనుమాన్ జయంతిని నిర్వహించడానికి దేవాదాయ శాఖ సమాయత్తం అవుతుందని తెలిపారు. చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది భక్తులతో స్నేహపూర్వకంగా ఉండాలని అన్నారు. అదనపు ఎస్పీలు వినోద్‌కుమార్, భీమ్‌రావు, డీఎస్పీలు రఘు చందర్, ఉమామహేశ్వరరావు, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వర రావు, సిఐ రవి, ఎస్ఐలు ఉన్నారు

## తొమ్మిదో ప్యాకేజీ పనులు పూర్తి చేయకుండా ఏం చేశారు?

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** తొమ్మిదో ప్యాకేజీ పనులు పూర్తి చేసినట్లైతే ప్రజల దాహార్తి తీరేదని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వవిప్ ఆదిశ్రీనివాస్ అన్నారు.సోమవారం షేక్ గౌస్ కాంగ్రెస్ నాయకుడి కుమారుడి వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.దచదాహంతో ప్రజల దాహార్తిని తీర్చకుండా తొమ్మిదో ప్యాకేజీ పనులను పూర్తి చేయలేదని మండిపడ్డారు.పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ కుటుంభం దోచుకుని తిన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీగా నిలబెట్టిన అభ్యర్థిని భారి మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటనర్సయ్య,సద్దిలక్ష్మారెడ్డి,బండారిబాల్‌రెడ్డి,సింగి ల్విండో ఉపాధ్యక్షులు బుగ్గకృష్ణమూర్తి,రఫీక్,ఉప్పులరవి ఉన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు చేయూత

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామానికి చెందిన నక్క దేవయ్య సుగుణలది ఆర్థికంగా పేద కుటుంబం కావడంతో కూలి పని చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వీరి చిన్న కూతురు జల వివాహం నిశ్చయం కాగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వీరి దీనస్థితిని చూసి చలించిన గ్రామ మాజీ సర్పంచ్ బీమా సంతోష్ 50000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షనిగా, వీరి దీన పరిస్థితి గురించి తెలియగా కాంగ్రెస్ పార్టీ మండాదల్యాక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి మనసు చాటుకుని ఆ కుటుంబానికి అండగా నిలిచారు.

# విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు



**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం:** ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ పరీక్షల చైర్మన్ మధుమతి, ఫౌర్మర్ చైర్మన్ ఏ.ఎస్. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్.ఆర్. కాన్వెంట్ స్కూలులో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో స్టేట్ టాపర్గా ముమ్మడి హిమాన్సి, ఎక్సలెంట్ మెడల్ సహస్ర, క్లాస్ టాపర్లుగా పిట్ల రిత్విక, ఎడపెల్లి హర్షిణి, బెల్లాల రిషిక్ పటేల్, శ్రీనిర్, రిషి, దక్షతలు, బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు రెబ్బటి రాజశేఖర్, ఇన్స్పైరింగ్ టీచర్ అవార్డు కల్లెడ సుదీక్ష అవార్డులు రావడం జరిగింది.. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రెబ్బటి రాజశేఖర్ యాదవ్, మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, జెఎన్ వెంకట్ సునీత, కొక్కు పురుషోత్తం, జెట్టి లింగం, నేరేళ్ల దేవేందర్, దూదిగం గంగాధర్, నాగన్న, నల్ల రమేష్, వెంకట్ రెడ్డి, రామరాజు, క్యాతం తిరుపతి, గడ్డం శంకర్ రెడ్డి, రామానుజం, టీచర్లు భరత్, సుదీక్ష, రవళి, మోక్షజ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**ప్రజాపక్షం/వేములవాడ:** అర్బన్ మండలం అగ్రహారం హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా కొనసాగుతున్న భక్తుల రద్దీ భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో మారుతి తెలియజేశారు. భక్తులకు తాగునీటి సౌకర్యం కొరకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 200 క్యాన్ల చల్లటి నీరును, అదేవిధంగా 3000 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నట్లు మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. ఉదయము స్వామివారికి అభిషేకాలు నిర్వహించడం అనంతరము జెండా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు హనుమాన్ దీక్ష స్వాములకు అన్నదాని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మారుతి తెలియజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జోడు ఆంజనేయ స్వామి వాళ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారిని దర్శించుకున్నారు.

## ఎల్లమ్మ గుడిలో చోరీ

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండలంలోని ఓబులాపురం గ్రామంలోని ఎల్లమ్మ గుడి తాళం పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. కాగా సుమారు తులం వరకు బంగారం అపహరణకు గురైనట్లు పిర్యాదు రాగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# సమాజసేవ చేసే స్థాయికి ఎదగాలి

ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌రావు




**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవచేసే స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు గురువులకు పేరు తీసుకురావాలని ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు సూర్య గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ బోయినిపెల్లి శ్రీధర్‌రావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం సూర్య గ్లోబల్ స్కూల్‌లో సూర్య షైనింగ్ మూమెంట్స్2024 కల్చరల్ మీట్ నిర్వహించిన కార్యక్రమం ఆద్యంతం విద్యార్థుల కేరింతలతో అట్టహాసంగా జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు బోయినపెల్లి శ్రీధర్‌రావు, డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్‌రావు మౌనిక రావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయినిపల్లి శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజంలో సెల్ ఫోన్ టీవిలకు బానిస కాకుండా, తల్లిందడ్రులు చెప్పిన మాటలు వింటూ గురువులు చూపిన దారిలో నడుస్తూ పాఠశాల తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు స్పోర్ట్స్‌లో అకాడమిక్స్‌లో ఇతరత్రా కరిక్యులర్ ఆక్టివిటీస్‌లో మన సూర్య పిల్లలు భయం లేకుండా ముందుండడం చాలా అభినందనీయమన్నారు శివతాండవం, బాల రామాయణం, అమ్మ గొప్పతనం తెలిపే నాటిక, రైతులు సైనికుల గొప్పతనాన్ని చూపిస్తు చేయబడిన డాన్స్‌లు అలరించాయి. డైరెక్టర్లు బోయినపెల్లి శ్రీధర్‌రావుర జిత, బియ్యాల హరిచరణ్‌రావు, జువ్వాడి మౌనిక హరిచరణ్‌రావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్మెడ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వేములవాడ :** పట్టణంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు, 62వ జన్మదిన వేడుకలను పట్టణ పార్టీ శ్రేణులు ఘనంగా జరిపారు. జిల్లా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా రాజన్న సన్నిధిలో స్వామివారికి కోడె మొక్కు చెల్లించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. చల్మెడ లక్ష్మీనరసింహారావు, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ రాజన్నను వేడుకుంటున్నామని తెలిపారు. పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి రామచందర్, నరాల శేఖర్, గోలి మహేష్, జోగిని శంకర్, పట్టణ సీనియర్ నాయకులు మాదాడి గజానందరావు, పొలాస నరేందర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, జీవన్ గౌడ్, లైసెట్టి మల్లేశం, పాషా, నాయకులు వెంకట్ రెడ్డి, పోతూ అనిల్ కుమార్, దుర్గం మహేష్, గజ్జల రమేష్, హింగే కుమార్, దమ్మ భాస్కర్ రాము, మంతె సందీప్, తీగల హరీష్ గౌడ్, జేపీరావు, రాకేష్, మహేందర్, చిన్న జడల శీను,అంబటి సంతోష్,రాజేశంగౌడ్,రవిచంద్రగౌడ్,అక్రమ పాషా, అప్సర్, ప్రసాద్,మండలపార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, బియ్యాల ప్రమోద్,పార్వతిమహేష్, బాలకిషన్, దేవరాజు పాల్గొన్నారు.

## రాజన్న సన్నిధిలో కమిషనర్ హనుమంత్‌రావు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** స్వామివారి దర్శనం అనంతరం కళ్యాణమండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనము చేశారు. ఆలయ ఈఓ డి.కృష్ణ ప్రసాద్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం, చిత్రపటం అందజేశారు. వీరి వెంట ఆర్డీవో రాజేశ్వర్, ఏఈవోలు సంకపల్లి హరికిషన్, జయకుమారి, బ్రహ్మన్న శ్రీనివాస్, ప్రతాప్, నవీన్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, తిరుపతిరావు, ఆలయ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, ఎడ్ల శివ సాయి ఉన్నారు.



# నృసింహుడి ఆలయంలో పూజలు

**ప్రజాపక్షం / ధర్మపురి :** పవిత్ర గోదావరి నదీ తీర పుణ్య క్షేత్రం, జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామివారిని మంగళవారం తెలంగాణ దేవాదాయ, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రధానాలయం శ్రీ యోగానంద లక్ష్మి నృసింహుడి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్‌స్వామివారి శేషవస్త్రంతో సన్మానించి, లడ్డు ప్రసాదం అందించారు. ఆలయనిత్యాన్నదానంలోభక్తులతో కలిసి కమిషనర్ భోజనం చేశారు. నాణ్యమైనతృప్తికరమైన భోజనం అం దించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ అర్చకులు, సిబ్బంది పలు సమస్యలతో కూడిన వినతి పత్రం కమిషనర్‌కు అందించారు.



## ఫ్యాక్టరీ పునరుద్ధరణ ప్రకటనపై రైతుల హర్షం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని నిజామాబాద్ సభా వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి అన్నారు.సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావులకు చెరుకు రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/తానూర్ :** హనుమాన్ జయంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమంతుని విగ్రహానికి మండల కేంద్రంలో గ్రామ ఆలయ అర్చకుడు సచిన్ పాఠక్,గ్రామ పెద్దలు ఘనంగా పూజలు చేశారు. అనంతరం సాయిబాబా టెంపుల్ నుండి(దాంగ్యపల్లి) అంజనేయ స్వామి ఆలయం వరకు యువకులు గ్రామ ప్రధాన వీధుల గుండా భాజా భజంతుల మధ్య నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు పంగి పందరి,ఉప అధ్యక్షుడు రాములు, భండారే సోమ్నాద్,గార్గోట్ పోశెట్టి,ఎస్.ఐ లోకం సందీప్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### లోకేశ్వరంలో



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అలాగే రాజు ర గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయంలో భ క్తులు,గ్రామస్తులు హనుమాన్ జయంతి సందర్భంగా అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, హనుమాన్ దీక్ష సేవాసమితి భక్తులు పాల్గోన్నారు.

### కడ్తాల్‌లో

హనుమాన్ జయంతోత్సవం పురస్కరించుకొని మండలంలో కడ్తాల్ గ్రామంలో పురాతన హనుమాన్ ఆలయంలో మంగళవారం నిర్వహించిన అఖండ భజన కార్యక్రమం పలువురు భక్తులను విశేషంగా అలరించింది.గ్రామంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ రామనంద స్వామి ఆధ్వర్యంలో శిష్య బృందం భజన పాటు ఆలపించా అంతకుముందు ఆలయంలో అంజనీపుత్రునికి భక్తులు పూజలు జరిపారు.అనంతరం అన్నదానం చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ముత్తా రం :** ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న ఊరూరా భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముత్తారం మండలంలోని ఓడేడు, అడవి శ్రీరాంపూర్, ముత్తారం గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జై బోలో వీరహనుమాన్.. అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నంలోని గుండు ఆంజనేయస్వామి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దీక్ష స్వాములు ప్రత్యేక అభిషేకాలు చేసి పూజలు చేశారు. మాజీ సర్పంచ్ అరవింద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్‌గౌడ్ ఉచిత ఆటో సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటిసి సభ్యులు మధుకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతిగౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

**మల్యాల:** కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా రాష్ట్ర బీసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రీ కీర్తిశేషులు పొన్నం సత్తయ్యగౌడ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా మంగళవారం దాదాపు భక్తులకు 800 లీటర్ల మజ్జిగ స్థానిక ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం చేతలుమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణా చారి, కందుల గంగాధర్, తాళ్లపల్లి విక్రమ్‌గౌడ్, నిఖిల్, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు సల్ల అరుణ, బండ మమత, నిమ్మ మంజుల, మానిత్విరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక చొప్పదండి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం స్వామి వారిని దర్శించుకున్నారు.

**ప్రజాపక్షం / ధర్మపురి :** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ధర్మపురి పట్టణంలోని శ్రీ సత్యసాయి ఇండస్ట్రీస్ యజమాని అక్కనపల్లి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రెండు వేల మంది హనుమాన్ భక్తులకు అల్పాహారం, చల్లని త్రాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న రైస్‌మిల్ ఆవరణలో అల్పాహారం ఏర్పాటు చేయగా, ఉదయం 9 నుండి 11గంటల వరకు భక్తులు ఆకలి తీర్చుకున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు నుండి ధర్మపురి క్షేత్రానికి విచ్చేసిన హనుమాన్ భక్తులు అల్పాహారం ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు.



**ప్రజాపక్షం / ధర్మపురి :** ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురిలో హనుమాన్ జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పోటేత్తారు. శ్రీ లక్ష్మి నృసింహ స్వామి అనుబంధ దేవాలయాలు శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామివారికి రుద్రాభిషేకం, మన్య సూక్తం, సుందర కాండ పారాయణం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పట్టణంలోని హనుమాన్ వాడలో విగ్రహంతో పాటు గంగపుత్ర సంఘం హనుమాన్ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ఎస్. దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మ ణ్, జక్కు రవీందర్, మొగిలి ప్రసాద్, అశెట్టి శ్రీనివాస్, కౌన్సిలర్, గరిగె అరుణ తదితరులు పాల్గొన్నారు.

### మల్లాపూర్‌లో



జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోహనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో హనుమాన్‌దీక్షా స్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. వేలాది సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు. పాల్గొన్న వారిలో ఎంపిపి సరోజన ఆదిరెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జలపతి రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిలు సత్తెమ్మ మల్లయ్య, ఆకుతోట రాజేష్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్న భక్తులు పాల్గొన్నారు.

### ఇబ్రహీంపట్నంలో



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం, పంచముఖ హనుమాన్ ఆలయం, కంతివాడ కట్టులోని హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా ఆలయాలలో స్థానిక ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు, తెలంగాణ జన సమితి పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డిలు దర్శించుకుని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా గ్రామపంచాయితీ సమీపంలోని హనుమాన్ ఆలయం ఆవరణలో గ్రామానికి చెందిన అన్నెపల్లి భూమేశ్వర్ తన సొంత ఖర్చులతో హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ మేరకు హనుమాన్ విగ్రహానికి అర్చకులు ప్రాణ ప్రతిష్ట చేయగా, అన్నపెల్లి భూమేశ్వర్ దంపతులు హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాల వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** హనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల హనుమాన్ ఆలయంలో టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ముల మోహన్ రెడ్డి, బాస శ్రావణ్, సింగిల్ విండో చైర్మన్ కట్ట మనోజ్, చిలువేరి దేవయ్య, చల్ల సునీల్, బోడ రమేష్, ఆకుల రాజు, ముక్కెర శ్రీనివాస్, టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్ కూన రాకేష్, కల్లెడ గంగాధర్, బైండ్ల శ్రీకాంత్, కోరె రాజు కుమార్ పాల్గొన్నారు.



## ప్రగతి పత్రాల పంపిణీ



**ప్రజాపక్షం/చొప్పదండి :** పాఠశాలల విద్యాసంవత్సరంలో చివరి పనిదినం కావడంతో మండల పరిదిలోని రేవెల్లి పాఠశాల హెచ్‌ఎం సిరిపురం ఆనందం విధ్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందించారు. అనంతరం పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేసి విధ్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముల్కల కుమార్ మాట్లాడుతూ మన ఊరు మన బడి అమ్మ ఆదర్శ పాఠశాల కింద పాఠశాలలకు ఎలక్ట్రిసిటీ వైరింగ్, ఫర్నిచర్, లైబ్రరీ పుస్తకాలు, స్పోర్ట్స్ మెటీరియల్, మంచినీటి సౌకర్యం, డైనింగ్ హాల్ వంటి మౌలిక సౌకర్యాలు ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ వంటి డిజిటల్, మాధ్యమాల ద్వారా గుణాత్మక బోధన అందించబడుతుందని, అందువల్ల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

## వినోద్ గెలిస్తేనే బతుకులు మారుతాయి

ట్రస్మా ముఖ్య సలహాదారుడు
యాదగిరి శేఖర్‌రావు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ ఎంపిగా విద్యావంతుడు, ప్రజల బాధలు, ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలు తెలిసిన వ్యక్తి అయిన బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలిస్తేనే తమ బ్రతుకుల్లో చీకటి తొలగి కొత్త వెలుగులు వస్తాయని ట్రస్మా ముఖ్య సలహాదారుడు యాదగిరి శేఖర్‌రావు అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బోయినపల్లి వినోద్‌ను ఎంపీగా గెలిపిస్తామని, ఊరూరా తిరిగి ప్రజలను చైతన్యం చేస్తామని, ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలు స్పష్టం చేశారు. మంగళవారం కరీంనగర్‌లోని మైత్రి హోటల్‌లో ట్రస్మా ముఖ్య సలహాదారుడు యాదగిరి శేఖర్‌రావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా శేఖర్‌రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి విద్యా పన్ను కట్టడం జరుగుతుందని, ఇప్పటి వరకు 11 లక్షల వేల కోట్లు విద్యాపన్ను రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేశాయని పేర్కొన్నారు. ఈ పన్ను ద్వారా వసూలు చేసిన డబ్బులు విద్యా వ్యవస్థకు ఖర్చు పెట్టాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్‌తో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. చాలీచాలని వేతనాలతో ప్రైవేట్ ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. 2018లో కరీంనగర్ ఎంపిగా ఉన్న బోయినపల్లి వినోద్ కుమార్ చట్టం కోసం పార్లమెంటులో ప్రైవేట్ బిల్లుకు ప్రతిపాదన చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా హెల్త్ రీయంబర్స్‌మెంట్ కల్పించాలని పేర్కొన్నారు. దేశంలోని 18 లక్షల మందికి ఎన్ఐ ఓఎస్ ద్వారా డీఎల్ఈడీ అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్ ఇప్పించారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వేణుగౌడ్, రమేష్, రవీందర్ రెడ్డి, మధుసూధన్, రవి, రాజుయాదవ్, భరత్ తదితరులున్నారు.



## బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి ఎస్.శ్రీవాణి కరీంనగర్ నుంచి సికింద్రాబాద్ ఎస్సీ ఎస్టీ కోర్టుకు బదిలీపై వెళ్తున్న సంధర్భంగా కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పివి రాజ్ కుమార్ బేతి మహేందర్ రెడ్డి ఆద్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో మెడియేషన్ సెంటర్‌లో వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి బి.ప్రతిమ హాజరయ్యారు. పలువురు సీనియర్ న్యాయవాదులు కుసుంబా కృష్ణారావు, కె.సంజీవరెడ్డి, కిరణ్ కుమార్, తునికి పవన్ కుమార్, దేవేందర్ రెడ్డి, రమణారావు, తణుకు శ్రీరాములు, రావూఫ్, లింగంపల్లి నాగరాజులు మాట్లాడుతూ న్యాయమూర్తి శ్రీవాణి కరీంనగర్ జిల్లాలో మొదట మున్సిఫ్ మెజిస్ట్రేట్‌గా తర్వాత ప్రమోషన్‌పై జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తిగా, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా మంచి గుర్తింపు పొందారని, జిల్లాకు వచ్చి రెండు సంవత్సరాల ఎనిమిది నెలల్లో 2100 కేసులను డిస్పోజల్ చేశారని, రాబోయే కాలంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా కరీంనగర్‌కు రావాలని, హైకోర్టు జడ్జిగా చూడాలని కరీంనగర్ న్యాయవాదుల తరపున కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తి శ్రీవాణిని ఘనంగా సన్మానించారు.

